ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 14 । జూన్ । 2025 పేజీలు 6



5

## కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ





# కబ్జా చెర నుంచి విముక్తి?

ఐదేళ్ల అంతరాయానికి తెర లేపిన అధికారులు

కోర్టుఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ సూచనలప్రకారం సర్వే

ఆక్రమించుకొని అద్దెకిస్తున్న ప్రభుత్వ భూములు

ఇరిగేషన్ స్థలానికి హద్దులు పెట్టిన అధికారులు

రెవెన్యూ అధికారులు సర్వే చేసిఇరిగేషన్అధికారులకు అప్పగింత

- ఇప్పటికైనా ఆ భూమిని స్వాధీన పరుచుకుంటారా?

6

రెంజల్, జూన్ 13(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. తొలకరి జల్లుకు ముందుగా దుక్కులు దున్నడం, సేంద్రియ ఎరువులు సిద్ధం చేసుకోవడం తదితర పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు.



# రైతుల సందడి

# అన్ని సమస్యలకు ఒకే దరఖాస్తు..



6

అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వం

కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు

# మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు అన్యాయం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 13:** కామారెడ్డి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి వచ్చే నెల 15 వరకు అన్ని మండలాల కమిటీలు నియమించాలని, ఆ తర్వాత జిల్లా కమిటీ నియమించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 40 మంది ఎమ్మెల్యేలు అత్యధికంగా గిరిజనుల ఓట్లతో గెలిచారన్నారు. అలాంటిది మంత్రివర్గంలో గిరిజనులకు మాత్రం అవకాశం కల్పించకపోవడం అన్యాయమన్నారు. తమపై ఇంత వివక్ష ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. కేవలం డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పదవులు రాని బడా బాబుల ఇంటికి వెళ్లి బుజ్జగిస్తారని, తమకు మాత్రం పదవుల అవకాశం ఇవ్వకపోవడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో గిరిజన వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని, తమ కార్పొరేషన్ మాత్రమే కాకుండా ఇతర కార్పొరేషన్ లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గిరిజన బిడ్డ సింగర్ మంగ్లీ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. ఆ వేడుకల్లో డ్రగ్స్, విదేశీ మద్యం లేకున్నా ఆమెను ఇబ్బందులకు గురిచేసి గిరిజన బిడ్డను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం గిరిజనులకు పోడు పట్టాలు వచ్చాయని, ఈ ప్రభుత్వ హయాంలో అందరికి పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, జిల్లా నాయకులు రెడ్డి నాయక్, సదర్ నాయజ్, ఆనంద్ నాయక్, సర్వన్ నాయక్, రాంచంద్రం నాయక్, శంకర్ నాయక్, ప్రవీణ్ నాయక్, పండిత్ నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఎల్లారెడ్డి - జూన్ -13 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ వెంకట్రామ్ నగర్ వడ్డెర కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆవార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకుల కాలంలో అభివృద్ధికి నోచుకోలేని వెంకటరామ్ నగర్ వడ్డెర కాలనీ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఏడాదిన్నార కాలంలోనే ప్రత్యేక చొరవ తీసుకొని సీసీ రోడ్డు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుంపల శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం శ్రీనివాస్ ,కంచం సిద్ధిరాములు ,అంజయ్య, సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందజేసిన సబ్ రిజిస్టర్

**ఎల్లారెడ్డి జూన్- 13(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాల మీద ప్రేమతో రూ.25 వేల విలువ గల వస్తువులను అందించి తన ప్రేమను చాటుకున్నాడు.. మహమ్మద్ నగర్ మండలానికి చెందిన రవీందర్ నాయక్ %ా% ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహమ్మద్ నగర్ కి చెందిన ఎల్ రవీందర్, (సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్) 25వేల రూపాయల విలువ కలిగిన స్టేజి పోడియం, వాటర్ ప్యూరిఫైయర్,బ్యాండ్ సెట్ విరాళంగా అందజేయడం జరిగింది. వీరి సేవలను కొనియాడుతూ వెల్లుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామ ఏఎపీసీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి,గ్రామ పెద్దలు గంట సాయిలు,భాస్కర్, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని దీనిని సద్వినియోగం చేసుకొని మీరు కూడా జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. బాల్యంలో ప్రభుత్వ పాఠశాలలోనే చదివి నేడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ గా ఉద్యోగం పొందానని చెప్పారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్ గా పెద్ద అంబీర్ పేట్ రంగారెడ్డి జిల్లాలో పనిచేయుచున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుట్ల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు, చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు బాపూరావు,సుధీర్,వెంకట్ , నరేష్ , భార్గవి అరుణ సిఆర్పి మహిపాల్ ,గ్రామ పెద్దలు గంట సాయిలు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతులు కల్పించాలని వినతి



**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 13:** కామారెడ్డిభిక్కనూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్స్ హై స్కూల్ లలో విద్యార్థినీ విద్యార్థుల అవసరాల నిమిత్తం మరుగుదొడ్లను మరియు త్రాగునీటి సమస్యను తీర్చాలని అలాగే విద్యార్థుల మౌలిక వసతులను సమకూర్చాలని. అలాగే భిక్కనూర్ గ్రామంలో పాత ఎన్హెచ్ రోడ్డుపై డివైడర్ నిర్మించడం జరిగింది గత పాలకులు రోడ్డు మధ్య నుండి 55 ఫీట్లు డ్రైనే కాలువ నిర్మించాలని పనులు కొనసాగించారు. ఈ పనిలో భాగంగా ఎంతో మంది పేద ప్రజలు వారి సొంత ఇంటిని కోల్పోయి దిక్కు తోచని స్థితిలో వారు జీవనాన్ని సాగిస్తున్నారు. కొంతమంది ప్రజలు రోడ్డు పక్కన తాత్కాలిక నిర్మాణాలను నిర్మించుకొని భద్రత లేని జీవనాన్ని కొనసాగిస్తున్నారు కానీ కొంతమంది ప్రజా పాలకులమని చెప్పుకునేవారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి వారి ఆస్తులను కాపాడుకోవడానికి కోర్టుల ద్వారా స్టే ఆర్డర్లు తెచ్చుకోవడం మళ్ళీ గత కొంతకాలంగా నూతన నిర్మాణాలకు కొనసాగించడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ ఇందులో ముఖ్యంగా నష్టపోయింది సాధారణ ప్రజలు వారికి కావలసిన ఇల్లను కోల్పోయి నిస్సహాయ స్థితిలో చాలామంది ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా ఈ భిక్కనూర్ గ్రామంలో ని అక్రమ నిర్మాణాలను తొలగించి. రోడ్డు విస్తరణలో నష్టపోయిన ప్రజలకు న్యాయం జరిగే విధంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయాల పైన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారుల ద్వారా పూర్తి సమాచారం సేకరించి 15 రోజులలో సమస్య పరిష్కారం కృషి చేస్తాను తెలియజేశారు

## యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పంపిణీ

**బీబీపేట మండలం ప్రజా జ్యోతి జూన్ 13** బీబీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రారంభం రోజున పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం పంచడం జరిగింది . ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి మంచి విద్యను భోజనం పాఠ్యపుస్తకాలు ఇలాంటి ఎన్నో వసతులను లబ్ధి పొందాలని పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మీ మరియు ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి ఉపాధ్యాయులు అనంత కుమార్ సబితా స్రవంతి కిషన్ రావు మహిపాల్ టీచర్లు పాల్గొనడం జరిగింది





## రోడ్డుపై బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు

**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 13** బీబీపేట మండల కేంద్రంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలను జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలకు తరలించాలని ప్రస్తుతం ఉన్న బాలికల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ సభలో తీర్మానించి జిల్లా విద్యాధికారికి తీర్మాన పత్రం ఇట్టి తీర్మాన పత్రం విద్యాధికారి తీర్మానించడం సమంజసం కాదని శుక్రవారం జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల అక్కడే ఉండాలని పిల్లల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా విద్యాధికారి ఇట్టి తీర్మానంలో రద్దు చేసి విద్యార్థినుల తల్లిదండ్రులను బాధించవద్దని వారు తెలిపారు. ఒకవేళ రద్దు చేయని యెడల ఇట్టి ఆందోళన తీవ్రతరం చేస్తామని విద్యార్థినుల తల్లిదండ్రులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

**బిబిపేట్ మండల ప్రజా జ్యోతి జూన్ 13** బీబీపేట్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రాథమిక పాఠశాల నందు నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసము నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మీ మరియు ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి ఉపాధ్యాయులు అనంత కుమార్ కిషన్ రావు మహిపాల్ సబితా స్రవంతి పాల్గొనడం జరిగింది



# ఎల్లారెడ్డిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**తనిఖీల్లో సుమారు 200 వాహనాలకు పెండింగ్ చలాన్లు క్లియర్**



**ఎల్లారెడ్డి జోన్ 13 (ప్రజా జ్యోతి )** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ ఇచ్చే పట్టారు. ముఖ్యంగా పర్మిట్లు డ్రైవింగ్ లైసెన్స్ లు రికార్డులు సరిగా లేని వాహనాలను జరిమానాలు విధించారు. వాహనాలు తనిఖీల్లో సుమారు 200 పెండింగ్ వాహనాలపై ఉన్న చలాన్లను 1 లక్ష వరకు వసూలు చేయడం అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వివరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నంబర్ ప్లేట్ లేని తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వకూడదని పోలీసులు పేర్కొన్నారు. వాహనాల తనిఖీల్లో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్, పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**దివిపేట మండల ప్రజా జ్యోతి జూన్ 13** బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి , సిద్దిపేట వారి సహకారం తో మన బీబీపేట గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం రోజున ఉదయం: 9:30%ఖఎ% గంటల నుండి మధ్యాహ్నం 2:00%జూఎ% గంటల వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడును.

కావున గ్రామ ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోగలరని కోరడమైనది మరియు కంటి ఆపరేషన్ అవసరం ఉంది అనేవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ కూడా చేయబడును.

## పాముకాటుతో వ్యక్తి మృతి



**నాగిరెడ్డిపేట్,జూన్13(ప్రజాజ్యోతి):** పాముకాటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలో వాడి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాల్ లింగం కిష్టయ్య(67) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడని,గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో పాము వచ్చి కాటు వేసిందని,దీంతో పాము కాటువేసింది గమనించిన కిష్టయ్య భార్య సిద్దవ్వకు తెలుపడంతో హుటాహుటిన శుక్రవారం ఉదయం ప్రథమ చికిత్స నిమిత్తం మెదక్ జిల్లాలోని ఓ ఆసుపత్రికి తరలించామని అక్కడి వైద్యుల మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించమని సూచించడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించాడని భార్య సిద్దవ్వ పిర్యాదులో పేర్కొన్నారు.మృతుడికి ముగ్గురు పిల్లలు కలరు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

**-మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి**



**నాగిరెడ్డిపేట్,జూన్13(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని మండల విద్యాధికారి భాస్కర్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చీనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సరస్వతి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని నైపుణ్యాలు కలిగిన విద్యను అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఇందిరా,పంచాయతీ కార్యదర్శిసరేందర్ ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులతో భూ సమస్యల పరిష్కారం



ఎల్లారెడ్డి జూన్ 13 (ప్రజా జ్యోతి )భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండలంలోని అడవిలింగల్ గ్రామాల్లో మండల తహసిల్దార్ ప్రేమ్ సింగ్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిస్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షర అభ్యాసం

**మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 13** పెద్ద కొడపగల్ మండలంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సామూహిక అక్షర అభ్యాసం మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో గల సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు సాముహిక అక్షర అభ్యాసం చేయించారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మహేందర్ రెడ్డి, పండరి, బస్వరజ్ దేశాయ్, సంజీవ్,నాగు తదితరులు పాల్గొన్నారు.



## భూసమస్యల దరఖాస్తులు స్వీకరణ

**రామారెడ్డి జూన్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా రైతులు భూ సమస్యలు సమస్యలు తీర్చుకొనుటకు గ్రామాల వారీగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా పోసానిపేట గ్రామంలో 181 దరఖాస్తు స్వీకరించినట్లు ఆర్ఐ రవికాంత్ తెలిపారు. సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఏడో వార్డు అధ్యక్షుడిగా బెస్త మహేష్



ఎల్లారెడ్డి జూన్ 13 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బెస్త మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బేస్త మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అప్పజెప్పిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలను అదేవిధంగా సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తానని, వార్డులో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## డిఎల్పివో సురేందర్

నాగిరెడ్డిపేట్,జూన్13(ప్రజాజ్యోతి): వర్షాకాల నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి,డిపిఎల్పివో సురేందర్ అన్నారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామ పంచాయతీని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు.నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అక్షర భ్యాసంలో పాల్గొని విద్యార్థులచే అక్షర భ్యాసం చేయించి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసారు.అలాగే గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి వనజ ఉన్నారు.





# పోలీసుల స్పెషల్ డ్రైవ్

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్సై

**నాగిరెడ్డిపేట్,జూన్13(ప్రజాజ్యోతి):** వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకునేందుకు పోలీసు శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా శుక్రవారం మండలంలోని తాండూర్ ఎక్స్ రోడ్డు వద్ద బోధన్ -హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎస్ సైమల్లారెడ్డి సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ మార్గం గుండా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు,గూడ్స్ వాహనాలు, కార్లు,లారీలు,అన్ని రకాల వాహనాల చలాన్లను తనిఖీ చేశారు.పెండింగ్ ఉన్న వాహనాలకు ఆన్ లైన్ ద్వారా చలాన్లను వసూళ్లు చేసారు.వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్పల్లి గ్రో మోర్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**ధర్పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో నూతనంగా గ్రో మోర్ బ్రాంచ్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ ప్రారంభించారు. .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ ధర్పల్లి లో గ్రోమోర్ ప్రారంభించడం అభినందనీయం అని,రైతులు గ్రోమోర్ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. గ్రోమోర్ జోనల్ హెడ్ వినుకొండ మురళీకృష్ణం రాజ్ మాట్లాడుతూ గ్రోమోర్ న బ్రాంచ్ లో నాణ్యమైన ఎరువులు,విత్తనాలు,వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. శాస్త్రవేత్తలతో రైతులకు భూసార పరీక్షలు ఉచితంగా చేయబడతాయని అన్నారు. అతి తక్కువ ధరలు స్ప్రే చేయడానికి డ్రోన్లు కూడా అద్దెకు ఇవ్వబడతాయని, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో ఎరువులను బుక్ చేసుకున్న వారి ఇంటి వద్దకు సేవలందిస్తామని అన్నారు, అలాగే వంద రూపాయల చే ప్రమాద బీమా చేసిన ఏదైనా ప్రమాదం జరిగితే రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్నందున రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ జోనల్ హెడ్ వినుకొండ మురళీకృష్ణం రాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్మార్కెటింగ్ మేనేజర్ కుమార్ రాజ్, శిల్ప, రాజేందర్, సాంబశివరావు, రత్న కిషోర్, గోపి కిషన్, శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# స్కూల్ బుక్స్, డ్రెస్సుల పంపిణీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13. శుక్రవారం మాచారెడ్డి మండల కేంద్రం అక్కాపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ లో ముఖ్య అతిథిగా కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగారపు రాజలింగం మాజీ సర్పంచ్ గడ్డం మమతా బాబు మాజీ ఎంపిటిసి లతా రమేష్ కురుమ చంద్రం ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.



# హాస కొత్తూరు లో రెవిన్యూ సదస్సు

కమ్మర్ పల్లి, ప్రజా జ్యోతి 13.....రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవిన్యూ సదసు లో భాగంగా శుక్రవారం రోజున కమ్మర్ పల్లి మండలం లోని హాసకొత్తూరు గ్రామం లో నిర్వహించరు. ఇందులో భాగంగా 153 దరఖాస్తు లు వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ శరత్ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు లు, గ్రామస్తులు పాలుగోన్నారు

# కాంగ్రెస్ మండల మైనార్టీ ఉపాధ్యక్షుడిగా యాసిన్



**ఎల్లారెడ్డి జూన్ - 13( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల మైనార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని పెద్దారెడ్డి (మాచాపూర్) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం.డి. యాసిన్‌ను మండల మైనార్టీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగిందని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇన్నాళ్లుగా పెద్ద రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పార్టీకి అంకితభావంతో సేవలందించిన యాసిన్ నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో ఉండే నడవడి, పార్టీపై విశ్వాసం వంటి అంశాలను గౌరవించి, ఆయన సేవలు ఇకపై మండల స్థాయిలో అవసరమని గుర్తించిన ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ ఈ కీలక పదవిని ఆయనకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.డి. యాసిన్ స్పందిస్తూ నాపై నమ్మకంతో పదవిని అప్పాజెప్పిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది నాకు మరింత బాధ్యతను కల్పించింది. పార్టీ పట్ల నాకున్న నమ్మకంతో, రెట్టింపు ఉత్సాహంతో, పార్టీ బలోపేతం కోసం సమర్థవంతంగా పని చేస్తాను అని పేర్కొన్నారు.



# భూముల ప్రయోజనం కోసమే భూభారతి

**రెంజల్, జూన్ 11 (ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లో గల రైతు వేదికలో ప్రతిష్టాత్మకంగా రైతుల భూముల ప్రయోజనం కోసం భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. గతంలో భూములు ఉండి పాస్ పుస్తకంలో నమోదు కానివి అలాగే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన పాసుబుక్కుల్లో ఎక్కించుకోలేని వారికి సాదా బైనామాలతో కొన్నవారికి రైతులు భూముల విషయాలలో ఇబ్బంది పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టమే ఈ భూభారతి ప్రతి ఒక రైతు మీ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలని రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల ను తహసిల్దార్ కు విన్నవించి దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రవి కుమార్, సిబ్బంది, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అక్షర అభ్యాసం

కమ్మర్ పల్లి. ప్రజా జ్యోతి 13. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున ఒకటవ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రాజేశ్వర్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాధ, మరియు పాఠశాల స్టాప్ సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,శ్యామల , మధు శేఖర్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## నిమిషాంభ దేవికి ప్రత్యేక పూజలు

బాల్కొండ జూన్ 13 :- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో 523 సంవత్సరాల నుండి కొలువై ఉన్న శ్రీ నిమిషా%శీ%భ దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారికి అభిషేకం, అనంతరం ఒడి బియ్యా%శీ% జోరుగా కొనసాగిందని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తెలిపారు. పూజాల అనంతరం టోకెన్ నం (60) నిజామాబాదు జిల్లా బాల్కొండ మ%శీ%డలం కిషాన్ నగర్ కు చెందిన కాశీలా మహాముని గోత్రానికి చెందిన చిలివేరి స్వామీనాథ్, విజయలక్ష్మి, కూతురు లహరి, కుమారుడు సాయి సిద్దార్థ కుటుంబం వారు అన్నదానం నిర్వహించరని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు తెలిపారు.భక్తులు ఆదిలాబాద్, నిర్మల్,నిజామాబాదు నుండీ పాల్గొన్నారు. ఈ ఆలయంలో ప్రతీ నెల మొదటి శుక్రవారం ఆలయంలో అన్నదానంలో భాగంగా జులై నెల మొదటి శుక్రవారం తేదీ 04-07-2025 టోకెన్ నం (61) భీంగల్ కు చెందిన వశిష్ఠమహా ముని గోత్రానికి చెందిన బ్రహ్మ రౌతు రాధా కిషన్, సుజాత, కుమారులు తరుణ్ కుమార్, వర్షత్,అల్లుడు పోలకొండ వామన్ వర్మ,సుకన్య, కూతురు అద్విక,కూతురు అల్లుడు పెల్లిరోజు సందర్భంగా అన్న దానం చేస్తున్నారు.అలాగే ఆగస్ట్ నెల నుండీ అన్నదానానికి ఖాళీలు ఉన్నాయని అన్నదానం చేసే వారు వెంటనే టోకెన్ నుంబర్ తీసుకొని పేర్లు మీ కుటుంబం గ్రూప్ ఫోటో పంపాలని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.ఇంతింతై వటుడింతై అన్నట్లు 2003 నుండి 2025 వరకు ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులను భక్తులచే చేయించు కుంటుంది.ఈ ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం అన్న దానం కొనసాగుతు ఉండటం విశేషం.

# పథకాలు ప్రజల దరిచేర్చాలి



**ఏర్గట్ల : జూన్ 13: (ప్రజాజ్యోతి):** మండలంలోని తొర్తి గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సోమా దేవరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహాలక్ష్మి పథకం 500/- లకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200/- యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్. ఇందిర అమ్మ ఇల్లు, వంటి పథకాలను అర్హులైన అందరికి అందేలా కార్యకర్తలు కృషిచేయాలి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శివాన్నోళ్ల శివకుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రజా ప్రబుత్వం ఏర్పడిన ఏడాది లోనే అర్హులు అందరికి రేషన్ కార్డు ఇచ్చి అన్ని సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్క పౌరునికి వివరించి రాబోయే స్థానిక ఎన్నికలలో మంచి మెజారిటీ తో గెలవాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగా ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగామోహన్, మండల ఉపాధ్యక్షుడు కౌడ బుమేశ్వర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుమన్ గౌడ్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్వాల లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జరం బాను, డాక్టర్ శేఖర్ జంబుక శంకర్, సురేష్, జంబుక రాజన్న, అన్వేష్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి

**బాల్కొండ ఆర్ సి జూన్ 13 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో శ్రీ నిమిషా%శీ%భ ఆలయం దేశంలోనే నాలుగో ఆలయంగా ప్రసిద్ధి, ఇంతవరకు ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర దక్షిణ ద్వార%శీ% లేనందున భక్తుల కోరిక మేరకు వ్పచ్చే వైకుంఠ ఏకాదశి నాటికి ఉత్తర దక్షిణ సింహ ద్వార%శీ% నిర్మాణం చెయ్యాలని విజ్ఞప్తి చేసినందున శ్రీ నిమిషా%శీ%భ ఆలయానికి ఉత్తర దక్షిణ ద్వార%శీ% నిర్మాణానికి శ్రీ నిమిషా%శీ%భ దేవి భక్తుల నిధులను " శ్రీ నిమిషంభ దేవి టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ " అకౌంట్ నో 073710011109628, ఐఎఫ్ఎస్సీ యూబీఐ నంబర్ 807371 బ్రాంచ్ బాల్కొండ, జిల్లా నిజామాబాదు (తెలంగాణ)పేరున నిధులు నేరుగా బ్యాంక్ ఖాతాలో జామచేసి స్క్రీన్ షాట్ తోసహా దాతల కుటుంభంలోని పేర్లు గోత్రం వివారాలు పెడితే ఆలయంలో శాశ్వత%శీ%గా ఉత్తర దక్షిణ సింహ ద్వారాల మీద శీల ఫలకంలో పేర్లను లిఖించ బడుతుందని ఆలయ సేవకులు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.




## నిరుద్యోగులకు 14న ఉద్యోగ మేళా

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 13 : జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి ఆధ్వర్యంలో హెచ్ సి ఎల్ టెక్నాలజీ సంస్థ నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాం 2024 - 2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న ఎం పీ సి, ఎం ఈ సి, సి ఈ సి, బై పీ సి ఓకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులకు 14 జూన్, 2025 (శనివారం)రోజున ఉదయం 10 గంటలకు శ్రీ వెంకటేశ్వర కంప్యూటర్ ఇన్సిట్యూట్, ఆల్ఫోర్స్ కాలేజ్ ముందర, కోటగల్లి కమాన్ ప్రక్కన, వర్నిరోడ్, నిజామాబాద్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రవేట్ కళాశాలలో ఎం పీ సి, ఎం ఈ సి, సి ఈ సి ఓకేషనల్ కంప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 / 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.**

## కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 13 : నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## గోనుగొప్పులలో పుస్తకాల పంపిణీ

**బాల్కొండ ఆర్.సి జూన్13 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గోనుగొప్పుల గ్రామంలో ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలల్లో పుస్తకాల పంపిణి చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో హైస్కూల్ %ఎవీ% సార్ మరియు ప్రైమరి స్కూల్ సార్ మరియు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, మరియు గ్రామ వీడీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.**



# కబ్జా చెర నుంచి విముక్తి?





ఆర్మూర్, జూన్ 13 (ప్రజాజ్యోతి)

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ రహదారి64 ప్రక్కన గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖకు చెందిన భూమిని ఆక్రమించుకొనిఅద్దెకిస్తున్న వైనం ఆ స్థలంలో ఎన్నో దుకాణాలు కనబడతాయి అది ప్రభుత్వాన్నిదా ప్రైవేట్ వాళ్లదా అనేది కోర్టుఉత్తర్వుల ద్వారా బయటపడింది ప్రభుత్వ భూములనుఎవరు కూడా ఆక్రమించుకోవడానికి లేదని కోర్టు పేర్కొంది ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న భూ ఆక్రమణ అంతరాయానికి తెర తొలగిపోయింది ఇరిగేషన్ కాలువ డి82/2/1/2 కు సంబంధించిన దాదాపు 21 మీటర్ల పోడువెడల్పుతో 1-38,ఒక ఎకరం ముప్పైఎనిమిది గుంటల భూమి ఆక్రమణకు గురై అద్దెకు నడుస్తుంది గత ఐదు సంవత్సరాల నుండి రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపాలిటీ అధికారులు ఎన్నోసార్లు శ్రమపడి సర్వే చేసి హద్దులు పాతినప్పటికీ అవి ప్రయోజనం లేకుండా పోయాయి ఎంత చేసిన శ్రమవృధాగాపోతుంటే ఈ మూడు శాఖల అధికారులు కూడా విసిగి వేసారి పోయారు.కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంది అంటే వారు కూడాఏమీ చేయలేని పరిస్థితి రాజకీయ ఒత్తిళ్ల కోర్టు నోటీసులు వారికి మనశ్శాంతి లేకుండా చేశాయి ఇప్పుడు కోర్టు ఉత్తర్వులు ఇచ్చే సరికి ఎలాగైనా ప్రభుత్వ భూమిని కాపాడాలని మూడు శాఖల అధికార బృందం సర్వే చేపట్టి స్వాధీనపరచుకోవడానికి సిద్ధమైంది

### భూ క్రమణా చట్టం(1905) వినియోగిస్తాంలి

ప్రభుత్వ భూములు అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమిస్తే భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ఆక్రమించుకున్న వారిపై పెనాల్టీ వేసి శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంది ఆ యొక్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది కనుక ఎవరు కూడా ప్రభుత్వ భూముల అక్రమణా జోలికి వెళ్ళద్దని ప్రభుత్వానికి సంబంధించిన ఇరిగేషన్ స్థలాలు గాని రెవెన్యూ స్థలాలు గాని మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలు గాని ప్రభుత్వానికి చెందినవి ఉంటే వాటి జోలికి పోవద్దని అక్కడక్కడ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల పైన కూడా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేము నడుచుకుంటామని ఎమ్మార్వో సత్యనారాయణ, తెలిపారు.ఈ సర్వే చేపట్టిన వారిలో ఇరిగేషన్ డి ఈ కృష్ణమూర్తి, మండల సర్వేయర్ రత్నాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దశరథ్,ఇరిగేషన్ ఏఈ, మూడు శాఖల కు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని సమస్యలకు ఒకే దరఖాస్తు

ఎల్లారెడ్డి జూన్ 13 (ప్రజా జ్యోతి) భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అందుకోసం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రస్తుతం భూ భారతి చట్టానికి సంబంధించిన రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. అన్ని సమస్యలకు ఒకే దరఖాస్తు చేసుకొనేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. సమస్య ఏదైనా అందుకు సంబంధించిన వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణికి సంబంధించిన పెండింగ్ సమస్యలను కూడా తాజాగా పరిష్కరించనున్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వారి చేతికి రసీదు ఇవ్వనున్నారు. ఈ రసీదులో అప్లికేషన్ నంబర్, దరఖాస్తు దారుడి పేరు తదితర వివరాలు ఉంటాయి. దీంతో కచ్చితంగా రెవెన్యూ అధికారులు ప్రతి దరఖాస్తును పరిష్కరించాల్సి ఉంటుంది.

### ఏయే వివరాలు సమర్పించాలి..

భూ సమస్యలు ఉన్న రైతులు తమ పేరు, పాస్ పుస్తకం వివరాలతో పాటు.. సర్వే నంబర్. సబ్ డివిజన్ నంబర్, భూమికి సంబంధించిన వివరణ, భూ స్వభావం, భూమి సంక్రమించిన విధానం.. ఏ విధమైన సమస్య అనే వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి మొత్తం ఏడు కాలాలు ఉంటాయి?

### ఏయే సమస్యలను పరిష్కరిస్తారు?

పాస్ బుక్ లో సర్వే నంబర్ ఎక్కకపోవడం.. సర్వే నంబర్ ఎక్కినా రైతు పేరు మీద ఎక్కకపోవడం.. సర్వే నంబర్ వచ్చినప్పటికీ సంతకం కాకపోవడం.. సర్వే నంబర్లలో సవరణ.. నిషేధిత జాబితాలో ఉన్న పేరు తొలగించడానికి లేదా చేర్చడానికి.. పట్టా హక్కుల గురించి వివరాలు ఇటువంటి సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించనున్నారు.

